సా. 5.30 విజయవాడవలె 5.45 ప్రసార విశేషాలు 6.00 ఆంగ్లములో వార్తలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 ఉర్దూలో వార్తలు 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామసీమలు 7.00 తెలుగులో వార్తలు 7.15 నేను నా భవిష్యత్తు రూపకం 7.30 చిత్రసీమ 7.45 నాటిక 8.15 జానపద గేయాలు 8.30 కె.ఆర్. సుబ్రహ్మణ్యం 8.45 హిందీలో వార్తలు కడప, విశాఖపట్టణాలు మాత్రము 9.00 ఆంగ్లములో వార్తలు 9.15 చిత్రసీమ 9.45 నడుస్తున్న చరిత్ర 10.00 మాలిని రాజారావు 10.30 ఆంగ్లములో వార్తలు 10.35 జనగణమన ప్రసార సమాప్తి.

విశాఖపట్నం

822.6 మీ. (930 కిలోసై.)
ఉ. 6.00 నుండి 9.00 వరకు

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి సంగీతం 6.35 హిందీలో వార్తలు 6.40 ఆంగ్లములో వార్తలు 6.45 నందా లాల్ మోహన్ నరోడ 7.15 యువవాణి హిందూస్థాని సంగీతం 9.00 ప్రసార సమాప్తి.

ఉ. 2.00 పిల్లగానే 2.10 ఉర్దూలో వార్తలు 2.20 సుగమసంగీత కమలాదేవి దినశ్రీ 2.30 అమీరీబాగ్ 2.50 సుగమ సంగీత కమలాదేవి దినశ్రీ 3.00 ప్రసార సమాప్తి.

సా. 5.30 యువవాణి పలిపాటలు కడలి కార్యక్రమము 5.45 కన్నడములో కార్యక్రమము 6.45 హిందీలో వార్తలు 9.00 పిల్లగానే 9.15 ఉర్దూలో వార్తలు 9.30 ఉర్దూలో కార్యక్రమము 10.30 జనగణమన ప్రసార సమాప్తి.

విజయవాడ

867.1 మీ. (84 కిలోసై.)
ఉ. 6.00 నుండి 9.00 వరకు

ఉ. 6.00 వందేమాతరం శుభోదయం ప్రసార విశేషాలు 6.10 భక్తి రంజని నరసింహదాసకీర్తనలు 6.40 ఆంగ్లములో వార్తలు 6.45 సూర్యమతావళి 6.50 పొలం పనుల 7.00 తెలుగులో వార్తలు 7.15 ఎన్ సూర్యనారాయణమూర్తి కార్టూనెట్ 7.45 హిందీలో వార్తలు 8.15 ఆంగ్లములో వార్తలు 8.30 హైదరాబాద్‌వలె 9.00 ప్రసార సమాప్తి.

విశాఖపట్నం

822.6 మీ. (930 కిలోసై.)
మ. 12.00 నుండి 2.00 వరకు

మ. 11.45 చిత్రతరంగిణి 12.05 గజానన రావు బోషి: వయలిన్ 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం 1.30 ఆంగ్లములో వార్తలు 1.40 వసిడివండలు 1.50 తెలుగులో వార్తలు 2.00 బాలవరణ సూచన 2.01 ఎస్. సూర్యనారాయణమూర్తి. కార్టినెట్ 2.30 ప్రసార సమాప్తి.

సా. 5.30 అధికార నరసింగరావు 5.55 స్థానిక ప్రకటనలు 6.00 ఆంగ్లములో వార్తలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 లలిత సంగీతం 6.25 వ్యవసాయదారులకు కార్యక్రమం 6.30 మధుపన్ హిందీలో కార్యక్రమము 6.46 తెలుగు పాట 7.00 తెలుగులో వార్తలు 7.15 పండుసీమలు 7.15 నాటిక (హైదరాబాద్ నుండి రిలే) 8.15 యువవాణి 8.45 హిందీలో వార్తలు 9.00 ఆంగ్లములో వార్తలు 9.15 స్వాతంత్రోద్యమములో మునిముల పాత్ర 9.45 లలిత సంగీతం 10.00 అధికార నరసింగరావు 10.30 ఆంగ్లములో వార్తలు 10.35 జనగణమన, ప్రసార సమాప్తి.

పాక్ అధికారుల అసభ్య ప్రవర్తనపై భారత ప్రభుత్వం తీవ్ర ఆక్షేపణ

ఢాకా, కరాచీలలో భారత దౌత్య అధికారి సతీమణి, ఇతరులను నిరోధించిన సంఘటనలు

న్యూఢిల్లీ ఏప్రిల్ 26 విలేకరి

ఢాకాలోని భారత డిప్యూటీ హైకమిషనర్ సతీమణిపట్ల పాకిస్తాన్ నుండి స్వదేశానికి వస్తున్న ఇతర భారతీయులపట్ల పాకిస్తాన్ అధికారులు చాలా అసభ్యంగా అక్షేపణీయంగా ప్రవర్తించినందుకు భారత ప్రభుత్వం పాకిస్తాన్‌కు తీవ్ర అక్షేపణలను తెలిపినది

భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషనర్‌కు అందజేసిన ఒక పత్రంలో ఈ అత్యాచారాలకు దిగిన దోషులను శిక్షించాలనీ ఈ సంఘటనపై పాకిస్తాన్ అధికారులు తగు వివరణ సమాధానం చెప్పవలసిందనీ కోరినది

నిన్న పాకిస్తాన్ హైకమిషనర్‌కు అందజేసిన పత్రాన్ని అనుసరించి కరాచీవిమాన శాశయంలో శ్రీమతి సేన్‌గుప్తపట్ల పాకిస్తాన్ అధికారులు పోలీసులు అక్షేపణీయంగా ప్రవర్తించారని తెలుస్తున్నది ఈ సంఘటనకు ముందుకూడా ఢాకా విమానాశయంలో ఆమెను పోలీసయ దండపై భారత ప్రభుత్వం ఆందోళనను వ్యక్తం చేసింది

దౌత్య సంబంధాలపైవియన్నా సదస్సు నిబంధనలను పాకిస్తాన్ ప్రభుత్వం ఉల్లంఘించిన విషయాన్ని కూడా భారత ప్రభుత్వం పాకిస్తాన్ హైకమిషన్ దృష్టికి తీసుకొని వచ్చింది

ఏప్రిల్ 23న కరాచీ విమానాశయం అధికారులు శ్రీమతి సేన్‌గుప్తపాకిస్తాన్‌లోని భారత హైకమిషన్ కొరియర్‌ను ఢిల్లీకి వెళ్ళిపోవడానికి వీలులేదని ఆవేళారని ఇది తీవ్రమైన కవ్వింపు చర్య అని భారత ప్రభుత్వం ఈ పత్రంలో వర్ణించింది

ఢాకాలోని భారత డిప్యూటీ హైకమిషనర్ మూసివేయడానికి సంబంధించి పాకిస్తాన్ ప్రభుత్వానికి భారత ప్రభుత్వం ఇచ్చిన అలిమేటమ్ గడువు ముగియక ముందు నేడు ఉదయం పాకిస్తాన్ హైకమిషనర్ జల్దాడి హైదర్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ సంయుక్తకార్యదర్శి ఎ. కె. రాయ్‌ను కలుసుకొని సంప్రతించారు గంట సేపు జరిగిన ఈ సమావేశం వివరాలు ఇంకా తెలియరాలేదు

ఢాకాలోని భారత దౌత్య కార్యాలయాన్ని మూసివేయడానికి పాకిస్తాన్ ప్రభుత్వం విధించిన గడువు ముగియడానికి ఒకరోజుముందుగా అదిదౌత్యమర్యాదలను పాటించడానికి సంబంధించిన వియన్నా ఒప్పందాన్ని గౌరవించుతుందో లేదో తెలియచేయవలసినదిగా నిన్న భారత ప్రభుత్వం పాకిస్తాన్‌ను కోరినది.

నిన్న విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ పాకిస్తాన్ హైకమిషనర్‌కు అందచేసిన పత్రంలో ఈ వివరాలున్నాయి.

21వ తేదీన శ్రీమతి సేన్‌గుప్త ఇతర భారతీయ ప్రయాణీకులతో పాటు కరాచీ విమానాశయంలో టెర్మినల్ నుండి విమానంవద్ద చేరుకొనడానికి బస్సును ఎక్కగా పలువురు పోలీసు అధికారులు వచ్చి ఆమెను బస్సునుండి దిగమని చెప్పి అయిదుకి లాగారు ఆమె సామానునుకూడా బస్సు నుండి లాగి క్రింద పడవేశారు. ఢిల్లీకి వెళ్లడానికి వీలులేదని అన్నారు

ఆమె బస్సునుండి కిందికి నిలువరించి తమ దాదులోనికి నెట్టివేసి తలుపులు మూసివేశారు. ఆమె ఢిల్లీకి వెళ్లకుండా పాకిస్తాన్ అధికారులు ఢాకా విమానాశ్రయంలో అమెపట్ల అసభ్యంగా ప్రవర్తించారు

ఎప్రిల్ 25వ తేదీన కూడా పాకిస్తాన్ అధికారులు శ్రీమతి సేన్‌గుప్త భారత హైకమిషనర్ కొరియర్‌తో అదేవిధంగా అసభ్యంగా ప్రవర్తించారు ఢిల్లీకి వెళ్లడానికి వీలులేదన్నారు భారత హైకమిషనర్ కోర్కెం గలిగించుకొని పాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యదర్శి నుండి వారు ఇద్దరు స్వదేశం వెళ్లడానికి అనుమతి ఇప్పించవలసివచ్చింది

"ధర్మభృత్య" పక్ష పత్రిక విడుదల

తెనాలి ఏప్రిల్ 26 (పి.టి.ఐ)

స్థానిక ప్రముఖ న్యాయవాది శ్రీ వారమంచు సుబ్బారావు ఎడిటర్‌గా "ధర్మభృత్య" పేరిట కొత్త తెలుగు పక్షపత్రిక వెలువడినది ఈ పత్రికను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు అదర్శాలను వ్యక్తీకరించడమే యీ పత్రిక ముఖ్యోద్దేశమనీ ప్రజల విశ్వాసంతోటే పత్రిక నడుపగలమని ఆయన చెప్పారు

ఆరవసారి బీహారు మంత్రివర్గ విస్తరణపై జనసంఘ్ విమర్శ

పాట్నా, ఏప్రిల్ 26 (యు.ఎన్.ఐ)

ముఖ్యమంత్రి శ్రీ కర్పూరీ ఠాకూర్ బీహార్ మంత్రివర్గాన్ని ఆరవసారి విస్తరించడంపై జనసంఘ్ బీహారులో విమర్శించింది

పదవసారిగా చేర్చుకున్న ఎస్.ఎస్.పి. మంత్రులు ఇద్దరిని మంత్రివర్గం నుండి తీసివేయాలని లేని పక్షంలో మంత్రివర్గపట్ల తమ వైఖరిని పునరాలోచించుకోవలసి వస్తుందని జనసంఘ్ హెచ్చరించింది

బంగాదేశ్‌కు సంఘీభావ సూచకంగా గౌలిపురాలో రెపు సమావేశం

హైదరాబాద్ ఏప్రిల్ 26

బంగ్లాదేశ్ ప్రజలకు సంఘీభావాన్ని తెలిపేందుకై ఈ నెల 28న గౌల

తీవ్రపోరాటం తర్వాత పైమనసింగ్, బోగాలు పాక్ సైనికులపశం

అగర్తలా, ఏప్రిల్ 26 (పి టి ఐ)

బంగ్లాదేశ్ విముక్తి సైన్యాలతో తీవ్రంగా పోరాడిన అనంతరం పాక్ సైన్యాలు పైమనసింగ్ బోగా పట్టణాలను స్వాధీనం చేసుకొనగలిగాయి

సరిహద్దుల అవతల నుండి అందిన సమాచారాన్నిబట్టి పైమనసింగ్ నిన్న పాకిస్తాన్ సైన్యం వశమైంది పాకిస్తాన్ సైన్యం రాంగ్ రోజుల పాటు ఈ పట్టణాన్ని స్వాధీనం చేసుకొనడానికై తీవ్రంగా పోరాడాయి విమాన దాడులను, ఫిరంగులతో దాడులను జరిపాయి

పాకిస్తాన్ సైనికులు నందాఖాలీ, గోరామారిల నుండి అడుకత్తెరి వ్యూహాన్ని పన్ని బోగా పట్టణాన్ని స్వాధీనం చేసుకున్నాయి. ఈ పట్టణం నుండి ముక్తి పోరాట దళాలు ఉపసంహరించుకున్నట్లు పాక్ సైన్యాలు సులభంగా దానిని ఆక్రమించుకొనగలిగాయి

బోగా నుండి వాయవ్యదిశలో ఉన్న జమాలపూర్ దిశగా పాక్ సైన్యాలు పురోగమిస్తున్నాయి

తూర్పు విభాగంలో స్వాతంత్ర్యయోధులు పాకిస్తాన్ దళాల గమనాన్ని నిరోధించగలిగాయి సిల్హెట్ కు 20 కిలోమీటర్ల దక్షిణంగా ఉన్న షేర్పూర్ వద్ద జమాలపూర్ వాయవ్యంగా సమీపంలోఉన్న మధోపూర్ వద్ద నిలచిపోయాయి షేర్పూర్ రేవుపై పాకిస్తాన్ విమానాలు దాడిచేశాయి

సిల్హెట్ పట్టణం బ్రాహ్మణ బారియా సమీపంలోని కొద్ది ప్రాంతం మినహా సిల్హెట్ జిలా అంతా విముక్తిదళాల అధీనంలోనే ఉన్నది.

రంగపూర్ విభాగంలోని పుల్ బారి ప్రాంతంలో పాకిస్తాన్ సైన్యాలు స్వాతంత్ర్య యోధులకై గాలింపు కార్యక్రమాన్ని ప్రారంభించాయి కూచ్‌బిహార్ వైపు భారతదేశంతోకల సరిహద్దునుమూసివేయదలిచినట్లున్నాయి. రంగపూర్ జిలాలో పాకిస్తాన్ సైన్యం ఇంతవరకు పెద్ద పోరాటమేమీ ఏర్పాటు చేయగలుగలేదు.

జెస్సోర్ విభాగంలో పాకిస్తాన్ దళాలు తీవ్రప్రతిఘటనను ఎదుర్కొంటున్నాయి బారిసాల్ వైపుఅవిరామంగా తేలకపోతున్నాయి నదీమార్గంలో పాకిస్తాన్ నౌకాదళం తోడ్పడుతూ గట్టుపైఉన్న గ్రామాలమీద విచక్షణారహితంగాకాల్పులు జరుపుతున్నాయి.

ఒక్కొక్కటి పాకిస్తాన్ పటాలంఒకటి కలకాగంజ్ వరకు వచ్చింది పశ్చిమ బెంగాల్‌లోని 24 పరగణాలజిల్లా సింగల్ గంజ్ సరిహద్దులోకి జెస్సోర్ ఎదురు వైపు ఉంటుంది కటగాంగ్ విభాగంలో స్వాతంత్ర్యయోధులు విశాల ప్రాంతాలను తమ అధీనంలో ఉంచుకున్నారు మాలు ఉండిపాకిస్తాన్ సైన్యంపై దాడులు చేసి వప్పాన్ని కలచుతున్నారు వాళ్ళు బరిసేపని రంగమతి చిటగాంగ్ రహదారివరకే దళాల సంచలనం పరిమితమైనది

ముక్తిపోరాటగతిని పరిశీలించినట్లయితే నదికి పశ్చిమంగాఉన్న ఇవతలి సరిహద్దు జిల్లాలు అధికంగా స్వాధీనంలోకి వచ్చాయి. ఎగువ వేళాయి. ఆచోటచుట్టుపట్ల కంద కాలు తవ్వి బెడ్ పదిపైగల బ్రిడ్జిలను కి పోతీదళాలు ధ్వంసం చేశాయి.

పెహర్‌పూర్ వద్దకల పాకిస్తాన్ బాటసైనికుడు ఒకరు ఆయుధం నుండి స్వాతంత్ర్య యోధులు కాల్పులు జరుపుతున్నారు.

పశ్చిమబెంగాల్‌లోని బేటాయికి ఎదురుగా సరిహద్దులో పాక్ సైనికులు గస్తీ తిరుగుతూ గతిర్మాత నుండి విరమించుకున్నారు

దర్శనానుండి బోదాంగారకు 24 కిలోమీటర్లదూరం రైలు సదుపాయానికి పాకిస్తాన్ సైన్యం ఏర్పాటు చేసింది.పాకిస్తాన్ సైనికుల ఆక్రమణలోకల చెహర్‌పూర్‌లో కర్ఫ్యూ విధించారు. అవిరుగు వద్దగల పెద్దురు పొదలను పాకిస్తాన్ సైనికులు నరికివేశారు. బండర్ గ్రామంలో కొందరిని అరెస్టు చేశారు

షేర్‌పూర్ ఓడరేవును ఆక్రమించుకొనడానికి గత వారంరోజులుగా పాకిస్తాన్ సైనికులు తీవ్రంగా పోరాడుతున్నారు కొమిల్లా విభాగంలో అఖౌర సిల్హెట్ మధ్య అనెరాసదిపై ఈ రేవు మార్గమే కీలక ప్రదేశం.

బారిసాల్‌ను పాక్ సైనికులుఆక్రమించుకున్నట్లు వార్తలు అందాయి

మూడు సైనిక మండలాలుగా బంగ్లాదేశ్ విభాగం

ముక్తిపోరాట తీవ్రప్రతిఘటనకు పాక్ సైన్యాలు లక్ష్యకొనలేక పోవడంతో పాక్ సైనికాధికారులు బంగ్లాదేశ్ పునర్నిర్మాణానికు కొత్త ఎత్తుగడలను వేస్తున్నారు తూర్పు బెంగాల్‌ను మూడు సైనిక విభాగాలు ఏర్పరచుకొని తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నారు

పాకిస్తాన్ రేడియో తీరుతాన్ని అనుసరించి తూర్పుబెంగాల్ సరిహద్దులో గో కొమిల్లా సైనిక విభాగాలుగా ఏర్పరచుకున్నారు. ఈ విభాగాలలో ఒకొక్కదానిని వరి ఉప విభాగాలుగా చేశారు. ఒక భాగపు కింద పూర్ కొన్ని పాంతం చిటగాంగ్ ఉల్లారేవుల ఉన్నాయి దానికి వదాన కేంద్రం చిటగాంగ్. రోడు రహదార్లు విచ్ఛిన్నమైనదున ఈ మూడు సైనిక విభాగాలను ఏర్పరచవలసి వచ్చింది

కాజీపేట-బల్లార్షా మార్గంలో తిరిగి రైళ్ళ రాకపోకలు

హైదరాబాద్, ఏప్రిల్ 26

బల్లార్షా-కాజీపేట పాసింజరు ఒకటి గూడ్సురైలు ఢీకొన్నప్రమాదంగా నిన్న రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలిగిన కాజీపేట-బల్లార్షా మార్గంలో రైళ్ళ రాకపోకలు వున్నట్లు పారంభమైనట్లు దక్షిణ మధ్యరైల్వే నేడు ప్రకటించింది

పాసింజర్ రైలును యధావిధిగా నడుపుతున్నట్లు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

రైల్వే మంత్రి శ్రీ హనుమంతయ్య నిన్నటి ప్రమాదంలో మరణించిన బాలిక తల్లిదండ్రులకు తమ సానుభూతి తెలియజేశారు

రైల్వేలోని సభ్యులు శ్రీ స్వామినాథన్ నేడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షత గాత్రులను పరామర్శించారు

సోవియట్ ప్రధానితో యాహ్యా ఖాన్ ప్రత్యేక దూత సంప్రతింపులు

మాస్కో, ఏప్రిల్ 26 (యు.ఎన్.ఐ)

పాకిస్తాన్ అధ్యక్షులు యాహ్యాఖాన్ ప్రత్యేకదూత అరబ్ మాస్కో నేడు సోవియట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్‌ను కలుసుకొని సంప్రదించారు

వీరి సంప్రతింపులలో మాస్కోలోని పాకిస్తాన్ రాయబారి అహమద్ మర్జూర్ కూడా పాల్గొన్నారు వీరి చర్చలపై అంతర్జాతీయంగా వెండితాలేదు

దేశవాళీపొగాకును వాణిజ్యసంస్థ కొనుగోలుచేసేఏర్పాటు

ముఖ్యమంత్రికి పార్లమెంటుసభ్యుడు సూర్యనారాయణ విజ్ఞప్తి

హైదరాబాద్ ఏప్రిల్ 26 యుఎన్ఐ

దేశవాళీ పొగాకు ధరలు ఒక్కసారిగా తగ్గిపోకుండేట్లు రాష్ట్రంలోని గుంటూరు కృష్ణా తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల రైతులు ఎంతో ఆందోళన చెందుతున్నారు.

ఒక కాండీ (227కిలోలు) 14 వందల రూపాయలకు కొన్న హోల్‌సేల్ వ్యాపారస్థులు ప్రస్తుతం 6 వందలనుండి 7 వందల వరకూ మాత్రమే దేశవాళీ పొగాకు ధర ఇస్తామంటున్నారని పార్లమెంటు సభ్యులు శ్రీ కె సూర్యనారాయణ చెప్పారు

గత వారం ఏలూరులో రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నిర్ధారణ పొగాకు పెంపకందారులు సమ్మేళనానికి పార్లమెంటుసభ్యుడు కె సూర్యనారాయణ అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

పొగాకు పండించే జిల్లాలన్నింటినుండి ప్రతినిధులు ఈ సమ్మేళనానికి ప్రతినిధులుగా హాజరౌతారు

శ్రీ సూర్యనారాయణ నేడు ముఖ్యమంత్రి తనిఖీ కొనసాగిన సైడ్ లైటింగ్ అర్బన్ రేవన్ దేశవాళీ పొగాకును పెద్ద మొత్తాలు కొనుగోలుచేయటం ద్వారా రైతులు నుండి అపారధాన్యాలకు పెద్దఎత్తున కొనుగోలుచేసి సైడ్ లైటింగ్ అర్బన్ రేవన్ ద్వారా పొగాకు కొనగలుచేసేలా ఇదే త్వరం సమాకరించటం ద్వారా పొగాకు ధరలు తగ్గిపోకుండా చూడాలని శ్రీ సూర్యనారాయణ ముఖ్యమంత్రి తనికోరారు

సంతోషంగా వైవాహిక జీవితాన్ని అనుభవించండి

వారం క్రితంగా డాక్టర్ కర్కారి (ఆర్ ఎమ్ పి సిద్ధాలిక్షణ సు సంప్రదించండి శ్రీ పురుషుల గుప్త రోగములు స్త్రీవలిసి లర్మత్వాధి విషయములు బలహీనతకు వరమూల బలహీనతకు అరుదయిన అమెరికన్ ఎలక్ట్రిక్ యంత్రముతో గ్యారంటీగా చికిత్స చేయబడును.

సంప్రదించు వేళలు ఉ 10 గం. నుండి మ. 2 గం. వరకు సా 4 గం నుండి రా 8 గం వరకు

ఆదివారాలు కూడా చికిత్సకు తెరచి ఉంటుంది.

నేషనల్ హెల్త్ సెంటర్ పద్మపురి ఏ-1 స్ట్రీట్‌నెం 5 ఎదుట.

బ్రాంచ్ సెంటర్ సికింద్రాబాద్ (పద్మావతి రోడ్ సికింద్రాబాద్)

ఓటర్ల జాబితాలో పేర్ల నమోదుకు తేదీ పొడిగించబడినది

మీ పేరు ఓటర్ల జాబితాలోఉన్నదా?

లేనిపక్షంలో మీ వయస్సు 1971 జనవరి 1వ తేదీ నాటికి 21 సంవత్సరాలుగానీ అంతకు మించిగానీ ఉన్నపక్షంలో ఓటర్ల జాబితాలో మీపేరును నమోదు చేసుకొనుహక్కును మీరు కలిగియున్నారు.

మీ పేరు ఓటర్ల జాబితాలో గలదేమో ధృవపరచుకొనండి. లేని పక్షంలో ఓటు చేయుటకు మీకుగల హక్కును వినియోగించు కొనజాలరు.

అట్టి జాబితాలో మీ పేరు లేకున్నను, ఒకవేళ ఉన్నా ముద్రణ పొరపాటు ఉన్నప్పటికీ మీ నియోజకవర్గంయొక్క ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్‌ను వెంటనే సంప్రదించండి. (అనగా హైదరాబాద్, సికిందరాబాద్ జంటనగరాలకు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ హైదరాబాద్, అసిస్టెంట్ కమిషనర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాదు మరియు మునిసిపల్ యైన పక్షంలో రెవెన్యూడివిజనల్ ఆఫీసర్ లేదా తహసీల్దారు)

ప్రతి ఇంటికి ఎన్యూమరేటరను పంపించు ఏర్పాటుకూడా జరుగుచున్నది. మీకు తమ వివరములను వారికి తెల్పుటగానీ లేదా జాబితాలో పేర్ల నమోదుకు సరేశించబడిన దరఖాస్తు ఫారం ముద్వారా నేరుగా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసరుకు అందజేయుటగానీ చేయవచ్చును.

దరఖాస్తు ఫీజు చెల్లించ నవసరంలేదు. పేర్ల నమోదుకు ఆఖరుతేదీ 15 మే 1971 వరకు పొడిగించబడినదని గమనించవలెను.

ఎన్నికల ప్రధాన అధికారి

ఆంధ్రప్రదేశ్

క్రీడాభూమి

శ్రీకృష్ణ ఫైవ్‌కు ఎమ్. ఆర్. రెడ్డి ట్రాఫీ

హైదరాబాద్ ఏప్రిల్ 26 (యు ఎన్.ఐ)

సికింద్రాబాద్ రైల్వే గ్రౌండ్స్‌లో జరుగుతున్న అఖిలభారత బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీ వైనల్స్‌లో శ్రీ కృష్ణా పేల్స్ జట్టు వి ఇయం పోటీంచి ఎమ్ ఆర్ రెడ్డి ట్రాఫీని గెలుచుకున్నది

శ్రీకృష్ణా పేల్స్ జట్టు, మద్రాస్ ఇండిగ్రీన్ కాప్ ఫ్యాక్టరీ (ఐ.సి.ఎఫ్) జట్టును 21-29; 29-24, 29-28 స్కోరులో ఓడించింది.

ఐ సి ఎఫ్ జట్టులో శ్రీయుతులు కరీమ్ పతార్, ఎర్రప్పలు. శ్రీకృష్ణా పేల్స్‌లో శ్రీయుతులు జయాలి, రవీంద్ర గోపాల్ బాగా ఆడారు.

ఈ పోటీలో ఉత్తమ క్రీడాకారుడుగా బెంగుళూరు టి ఇ ఎల్. జట్టుకు చెందిన శ్రీ అరవిందకుమార్‌ను ఎంపిక చేశారు.

వచ్చేనెలలో డేవిస్‌కప్ ఫైనల్స్

న్యూఢిల్లీ ఏప్రిల్ 26 (పి టి ఐ)

తూర్పు మండలం డేవిస్‌కప్ పోటీ "బి" విభాగంలో భారత జట్టుతో అడ్డానికి పాకిస్తాన్ విరాకరించిన పరిస్థితిలో ఆ పోటీలో భారత జట్టుకు వాక్ ఓవర్ ఇచ్చినట్లు ప్రకటించారని అఖిలభారత లాన్ టెన్నిస్ సంఘం కార్యదర్శి శ్రీ ఆర్ కె ఖన్నా తెలిపారు.

"ఎ" విభాగంలో ఆస్ట్రేలియాపై 9-2 స్కోరుతో గెలిచిన జపాన్‌జట్టుకు భారత జట్టుకుమధ్య జపాన్‌లో పోటీజరుగుతుంది

వచ్చేనెల 14 15 16 తేదీలలో ఆడడానికి జపాన్ కిలుకుతేసింది ఈ తేదీలు అనుకూలంగా ఉన్నదీ లేనిదీ వారికి తెలుపగలమని శ్రీఖన్నా జపాన్‌కు తెలియజేశారు.

జాతీయ హాకీ పోటీలో హైదరాబాద్ గెలుపు

బెంగుళూరు ఏప్రిల్ 26 (యు.ఎన్.ఐ)

ఇక్కడ జరుగుతున్న జాతీయ హాకీ టోర్నమెంట్‌లో హైదరాబాద్ జట్టు 2-1 స్కోరుతో కేరళను ఓడించింది

నేడు జరిగిన మిగిలిన మూడు మ్యాచ్‌లలో అస్సామ్ రాజస్థాన్‌లో చెరి ఒక గోలుచేసినప్పటికీ మ్యాచ్ డ్రా అయింది.

ఉత్తరప్రదేశ్ తోపాటు మధ్య ప్రదేశ్: మధ్య బాదేల మధ్య జరిగిన పోటీలో ఎవరూ గోల్ చేయకుండానే అదే డ్రా అయింది.

జాతీయపుట్‌బాల్‌లో తమిళనాడు విజయం

మద్రాస్, ఏప్రిల్ 26 యు ఎన్ఐ ఎ టి ఐ

ఇక్కడ జరుగుతున్న జాతీయ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో తమిళనాడు జట్టు 2-0 స్కోరుతో మధ్య ప్రదేశ్ జట్టును ఓడించింది

ప్రత్యర్థి జట్టుఅంత పటిష్టవంతంగా ఆడక పోయినప్పటికీ విజేత సమయం వరకు తమిళనాడుజట్టు ఒక్క గోలుకు మించి చేయలేకపోయింది.

ఇన్‌సైడ్ ఫార్వర్డ్ ఆడుతున్న తమిళ 42వ నిమిషంలో ఒకగోలు 69వ నిమిషంలో మరోగోల్ చేసాడు.

మిగతాగోల్సు పద్మనాభన్, శ్రీరాములు అరు మెనయాగమ్‌లు చేసారు

నగర కార్పొరేషను ఆధ్వర్యాన టోర్నమెంట్స్

హైదరాబాద్ ఏప్రిల్ 26 (పి టి ఐ)

నగరమున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యాన టోర్నమెంట్స్ జరుగనున్నాయి వీటిలో బాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, కబడ్డీ, ఫుట్‌బాల్ బ్యాడ్ మింటన్, బ్యాడ్‌మింటన్ తరహా సాఫ్‌బాల్‌కి-కొడెస్కి తాయిల్ పురుషులకు మహిళలకు అటల పోటీలు జరుగుతాయి

ఈ పోటీలలో క్రీడాకారులు లేదా వ్యక్తిగతంగా క్రీడాకారులు పాల్గొనవచ్చును పోటీలో పాల్గొనదలచినవారు వచ్చే నెల 7వ తేదీలోగా తమ పేరు నమోదు చేసుకోవాలి.

బంగ్లాదేశ్ నిధికి జగపతిపిక్చర్స్ 10వేల విరాళం

హైదరాబాద్, ఏప్రిల్ 26

"దసరాబుల్లోడు" శతదినోత్సవ సందర్భంలో జగపతి పిక్చర్స్ అధినేత శ్రీ వి. బి రాజేంద్రప్రసాద్‌బంగ్లాదేశ్‌నిధికి పదివేల రూపాయల విరాళం ఇచ్చారు

పోలీసు దుస్తులో వెళ్ళి ఖైదీని విడిపించిన సర్వశిక్షకుడు బృందం

చండీగఢ్ ఏప్రిల్ 26 యు ఎన్ ఐ

పంజాబ్ విశ్వవిద్యాలయంలో ఎం ఎ చెనల్ విద్యార్థి అనిల్‌సింగ్‌ను హత్యచేసిన నేరంపై అరెస్టు చేసిన రామూరి అనే విద్యార్థిని మొన్న చండీగఢ్ నుండి అమృత్‌సర్ పోలీసు కేంద్రానికి ఒక అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో తీసుకువెళుతుండగా పోలీసుల దుస్తులు ధరించివచ్చిన సర్వశిక్షకుల సాయుధవ్యక్తులు అతన్ని విడిపించుకుపోయారు

ఈసంఘటన కేవలం 7 కిలోమీటర్ల దూరంలోగల కంజ్లిపద్ద జరిగింది.

అనిల్‌సింగ్ జలంధర్ పోలీసు సూపరింటెండెంట్ కుమారుడు

అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యములో గల పోలీసు జీపు కంజి వద్దకు రాగానే పోలీసుదుస్తులలో ఉన్న సర్వశిక్షకులు జీపును ఆపవలసిందిగా సంజ్ఞ చేసారు.

జీపు ఆగగానే వారు పోలీసులపై దాడి చేసి రామూరి ని తీసుకుపోయారు

రాష్ట్ర ప్రభుత్వం దీనిపై మెజిస్ట్రేటు ద్వారా దర్యాప్తు జరిపించేందుకు ఉత్తర్వు జారీచేసింది

పశ్చిమ పాకిస్తాన్‌లో కాటక పరిస్థితులు

న్యూఢిల్లీ ఏప్రిల్ 26 (యు ఎన్ ఐ)

తూర్పుబెంగాల్‌లో గత నెలరోజులుగా ఉంతర్యుద్ధం కొనసాగడంతో పశ్చిమ పాకిస్తాన్ కాటకపరిస్థితిని ఎదుర్కోవలసి వచ్చినది

పశ్చిమసరిహద్దు రాష్ట్రాలయిన సరిహద్దు రాష్ట్రాలు తెలుపుతున్నాయి గవర్నరు రేవు సమావేశమై యీ సమస్యను గూర్చి చర్చించారని రేడియో పాకిస్తాన్ నేడు ప్రకటించినది.

పశ్చిమ పంజాబ్ గవర్నర్ యీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

నగరంలో నేడు

పాయింట్ రూ-30 గంటలకు ఆంధ్ర పదేశ్ సాహిత్య అకాడమీలో "బాపురెడ్డి గద్య కావ్యాలు" అవిష్కరణ సభ జరుగుతుంది. శ్రీ గడియారం వేంకటశేషశాస్త్రి అధ్యక్షత వహిస్తారు జి డాక్టర్ పదాల గోపాలరెడ్డి ఈ పుస్తకాన్ని ఆంగ్లంలో విడిస్తారు.



Toshiba REMCO

టేబుల్ ట్రాన్సిస్టర్

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ట్రాన్సిస్టర్ నిర్మాతలు, జపాన్‌లోని తోషీబా యొక్క సహకారముతో మనోహరముగా స్టైలిస్ చేయబడిన గెయిషా తయారుచేయబడుచున్నది. ఉత్కృష్టమైన ఈ "సెమికండక్టర్" పెల్, మీడియమ్ మరియు షార్ట్‌వేవ్ బ్యాండ్‌లలో అన్ని స్టేషన్లను అందుకొంటుంది. అందముగా డిజైన్ చేయబడిన గెయిషా స్పష్టముగా, తక్కువగా, నిర్భరగా వినిపించ చేస్తుంది. ఇంకా ఏమిటంటే, దాని వెల కూడా తక్కువ.

గెయిషా-కి బ్యాండ్లు కి ట్రాన్సిస్టర్ల హెడర్ తోపల నిర్మితమైన ఏరియల్ మరియు ఇయర్ ఫోన్, బ్యాటరీ ఎలిమినేటర్లు కనెక్షన్ కోసం జాక్‌లు కలిగినది

అది పనిచేయుట మరియు దాని వెల వలన దానిని చూడగానే, ఈ అందమైన గెయిషాను కొనవలెనని ప్రతి వ్యక్తికి అనిపిస్తుంది.

వెల: రూ. 310 మరియు అమ్మకపు పన్ను అదనము.

రెమ్‌కో రేడియోలు

స్పష్టమైన శబ్దమునకు సాటి లేనివి

రేడియో & ఎలెక్ట్రికల్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లి. సికింద్రాబాద్

సోల్ సెల్లింగ్ ఏజెంట్లు: మిమూర్ సేల్స్ ఇంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ హరినివాస్, 86 కున్నింగ్‌హామ్ రోడు, బెంగుళూరు-1 ఫోన్: 28175, 28176.

బ్రాంచి: 26-27 తంబుచెట్టిపేట మద్రాసు-1 ఫోన్: 28692

ఏజంట్లు మరియు సబ్‌ఏజంట్లు జిల్లాలకు వదాన దేశం. ఫైలట్ రేడియోహౌస్ 239 వేలాజీ రోడు, తిరుపతి.

సబ్‌డీలర్లు: తెనాలి: అప్పర్ ఏజెన్సీస్ లోపలరోడు. రేపల్ల: అమర సుబ్బారావు. చీరాల: అమిన్ టెడర్స్, సెవన్‌రోడ్సు. విజయవాడ: ఆంధ్రపిక్చర్ డిస్ట్రిబ్యూటర్ కార్పొరేషన్, గాంధీనగర్ ; బి కె. ఎలక్ట్రికల్స్, ప్రకాశంరోడు. దర్శివరం: అవిలూరా ఎలక్ట్రికల్స్ కొత్తరోడు. అనంతపురం: జిలా కర్నూలు: బాలాజీ ఏజెన్సీస్ 18, శ్రీ వెంకటాచలపతి ప్రపోప్రైటర్ చిత్తూరు: జాంబి ఎలక్ట్రికల్స్, కడప: కె. కె. ఎలక్ట్రికల్స్ బాపట్ల: గోపా రేడియోహౌస్ అద్దంకి: జనరల్ ఇంజనీరింగ్ కంపెనీ, ఆలూరిరోడు. హైదరాబాదు: కృష్ణా ఎంటర్ ప్రైజెస్, స్కూలర్ బోర్డర్ విభిన్న, కి-4-తిక్కన సెవన్‌రోడ్, కరీంనగర్ కె కొండయ్య అండ్ కంపెనీ, ఇవారి రోడు. గుంటూరు: హోమ్ రేడియో సెంటర్ పద్మనాభారావు. కనిగిరి: మురళి ఏజెన్సీస్, విజయనగరం: జేవుపల్లి ఎలక్ట్రికల్స్, అనంతపురం పేరిపేట: పారేడ్ వీధి. నెల్లూరు: తాడేపల్లిగూడెం: నవయుగ టెడర్స్ విజయవాడ కిడ్డర్. మచిలీపట్నం: రత్నం ఎలక్ట్రికల్స్ అండ్ జనరల్ స్టోర్స్, కడపటి మార్కెట్, రాజమండ్రి: రామకృష్ణా రేడియో అండ్ టెలివిజన్ కార్పొరేషన్ పోర్టుగేటు. రాయదుర్గం: శ్రీవిజయా రేడియోహౌస్ 6-192 మెయిన్‌బజార్ సంగ్రాం: శ్రీ శ్రీనివాస రేడియో సేల్స్ అండ్ సర్వీస్. నెం 92/1, మెయిన్‌రోడు. మహబూబ్‌నగర్: జనతా ఏజెన్సీస్, అంబేద్కర్ రోడు. తణుకు: వెంకటేశ్వరం రేడియోహౌస్, కాకినాడ: వెంకటేశ్వర రేడియో అండ్ ఎలక్ట్రికల్స్, కైకలరోడు. విశాఖపట్నం: సైగల్ లూనివర్సల్ స్టోర్స్, మెయిన్‌రోడు. మండపేట: సూర్యా ఎలక్ట్రికల్స్, మెయిన్‌రోడు.

'అధికారకాంగ్రెస్ పట్ల ప్రజల భ్రమలు త్వరలో తొలగిపోవడం ఖాయం'

మార్క్సిస్టుపార్టీ నాయకుడు నంబూద్రిపాద్ విశ్వాసం

కాల్పన్, ఏప్రిల్ 26 (యు ఎన్ ఐ)

అమలుకున్న దానికంటె ముందుగానే ఇండిరాగాంధీవర్గ, అధికార కాంగ్రెసేతర పక్షాల తమలతొలగిపోతాయని మార్క్సిస్టు పార్టీ వ్యవస్థాపకుడు శ్రీ నంబూద్రిపాద్ అన్నారు

కేంద్ర బడ్జెట్‌లో దాదాపు 28కోట్ల రూపాయలతో లోటుఉండడం పన్నుభారం పెరిగేనూరలు నష్టంగా కనిపించడంతో ఇంతవరకూ అనుసరిస్తూ వచ్చిన దిశాభోధ ఆర్థిక విధానాలనే ఇకముందుకూడా అమలుపరిచే విధంగా ఆర్థిక సంవత్సరాన్ని పొడిగించడం ఆశ్చర్యమని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు

యునిటరీ పాలనివ్యవస్థ ఒక్క భారత దేశంలోనే ఉండాలి తప్ప పాకిస్తాన్‌లో వలెనూ ఇండోనేషియాలో వలెనూ ఫెడరల్ విధానాలనే ఇకముందుకూడా అమలుపరిచే విధంగా రాజ్యాంగ సవరణ చేయవలసి వస్తుందని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు

"పాకిస్తాన్ వాళ్ళనుకున్నట్లు" వేరే జరిగిన నంటే కోర్కెలు అర్థరహితమని విమర్శించే అర్థం దేనికోగలరని ఆయన అన్నారు

పాక్ క్రికెట్ జట్టు బ్రిటన్ పర్యటనను భగ్నం చేయడానికి నిర్ణయం

ఇంగ్లాండ్‌లోని బెంగాలీల నాయకుల్ప్రకటన

లండన్ ఏప్రిల్ 26 రాయిటర్

బ్రిటన్‌లో పాకిస్తాన్ క్రికెట్ జట్టు పర్యటనను భగ్నం చేసేందుకు గట్టిగా యత్నిస్తామని ఇంగ్లాండ్‌లోని బెంగాలీలు ప్రకటించారు

ఈ పర్యటన వచ్చే శనివారంనాడు ఆరంభమై 10 వారాలపాటు సాగుతుంది ఈ కాలంలో పెద్దఎత్తున ప్రదర్శనలు జరపాలని ఇక్కడ బెంగాలీలు నిర్ణయించుకున్నారు

"పోటీలను భగ్నంచేసేందుకు మా శాయశక్తులా యత్నిస్తాం దక్షిణాఫ్రికా జట్టు పర్యటన నిలిపివేయాలని 1969లో చేసిన పనులన్నీ ఈ పారి కూడా చేస్తాం" అని బర్మింగ్‌హామ్‌లోని బంగ్లాదేశ్ కార్యాచరణసమితి అధ్యక్షుడు జి గ్లోలిపాషా అన్నారు.

ప్రదర్శనలు క్రికెట్ మైదానంలోనికి వెళ్లి ఆటకు అంతరాయం కల్గించేందుకు ఈలలు వేస్తారని ఆయనఅన్నారు

డొంక్యవర్గాలు అవిలంబిస్తారా అన్న ప్రశ్నకు సమాధానం చెప్పకూ ఆటను భగ్నం చేయడం దౌర్జన్యపర్యవసానాలకు దారితీయవచ్చునని" బెంగాలీ విద్యార్థులనుద్దేశించి నాయకుడు వలఅవఫ్ అన్నారు

"బంగ్లాదేశ్‌లో పాకిస్తాన్ సైన్యం జరిపిన నరమేధం 120కోట్ల నరకగల పాకిస్తాన్ విదేశీమారక ద్రవ్యం నిలువలను ఇప్పుడు 40కోట రూపాయలకు తగ్గాయి

దినదినం క్షీణిస్తూపోతున్న ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి పాకిస్తాన్ పలు పర్యటనలు తీసుకుంటున్నది

విదేశాలనుండి దిగుమతి చేసుకునే సరుకులలో ముఖ్యమైనవాటి సరుకులపై పాకిస్తాన్ ఏకపక్షం నిర్బంధాలను విధించినది కొనసాగుతున్న విలాసవస్తువుల దిగుమతి లపై నుంతాలను హెచ్చించినది

కార్మికులు, యజమానుల మధ్య సామరస్య సాధనే ప్రభుత్వవిధానం

బాదిల్కార్ వివరణ

న్యూఢిల్లి ఏప్రిల్ 26 (పి టి ఐ)

పరిశ్రమలలో కార్మికులకు, యజమానులకు మధ్య సంపూర్ణ సహకారం ఏర్పడటమే ధ్యేయంగా ఈ విధానం ఉన్నదని కేంద్ర కార్మికమంత్రి శ్రీ ఆర్ కె. బాదిల్కార్ అన్నారు

పరిశ్రమలలో కాలయోగ్యత దాదాపు రెండు రెట్లు పెరిగిపోతుందని కార్మికులు యజమానులు ఒక నియమావళి రూపొందించుకోవాలని ఆయన అన్నారు

ముంబాయ్ లేపు కార్మికులనుద్దేశించి ఒక ప్రసంగం చేస్తూ ఆయన ఇలా అన్నారు

మేహాద్రిగడ వాగుపై వంతెన నిర్మాణం

విశాఖపట్నం ఏప్రిల్ 26 (పి టి ఐ)

ఇక్కడికి సమీపంలోని మేహాద్రిగడ వాగుపై జాతీయ రహదారిలో నిర్మించిన వంతెనను ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన రవాణా మంత్రి శ్రీ రాజబహదూర్ ప్రారంభోత్సవం చేశారు

రాష్ట్రపరిపాలన మంత్రి ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సహకారం

దేశ ఆర్థికాభివృద్ధికి రవాణా సౌకర్యాల అభివృద్ధి ప్రాముఖ్యతను శ్రీరాజబహదూర్ వివరించారు రోడ్డు నిర్మాణానికి ఎక్కువ డబ్బులను కేటాయించడానికి ఉత్సాహపడాలని ఆయన విజ్ఞప్తి చేశారు

విజయవాడలో జూనియర్ హిందీ శిక్షణ కళాశాల

హైదరాబాద్ ఏప్రిల్ 26

విజయవాడలోని దక్షిణ భారత హిందీ ప్రచారసభ ఆంధ్రలోని ఆధ్యాత్మిక జిల్లాలో ఒకటవతేదీనుండి జూనియర్ హిందీ శిక్షణకళాశాలను నడుపుటకు నిర్ణయించినట్లు హైదరాబాద్‌లోని దక్షిణ భారత హిందీ ప్రచారసభ ఆంధ్ర కార్యదర్శి శ్రీ అప్పన్నశాస్త్రి ప్రకటించారు

విజయవాడలోని మాచవరంలోనున్న దక్షిణభారత హిందీ ప్రచారసభ (ఆంధ్ర) భవనంలో ఈ కళాశాలను నిర్వహించాలని నిర్ణయించారు దీనినుండి హైదరాబాద్ తప్పనిసరి ప్రకటనలో తెలిపారు.

కేరళ మంత్రివర్గంలో చేరరాదని అధికార కాంగ్రెస్ నిర్ణయం

కాల్పన్ ఏప్రిల్ 26 (పి టి ఐ)

ప్రస్తుతానికి కేరళ మంత్రి వర్గంలో చేరకుండా దానిని బలపరచాలని రాష్ట్ర అధికార కాంగ్రెస్ నిర్ణయించినది

అధికార కాంగ్రెస్ కేరళ మంత్రి వర్గంలో చేరడం గురించి బాగా యోచించాలని తొందరపడి దీనిపై నిర్ణయం గైకొనడానికి వీలులేదని కేరళ అధికార కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పాలేపట్టి పతికా విలేకరులతో అన్నారు

ప్రస్తుతానికి మంత్రివర్గంలో చేరి ఉద్యోగాన్ని విరమించినట్లు కేరళ పదేళ్ కాంగ్రెస్ కమిటి కార్యదర్శి శ్రీ అంబోనీ తెలిపారు

నంబూద్రిపాద్ ప్రకటన

కేరళ మంత్రివర్గంలో చేరరాదనిఅధికార కాంగ్రెస్ గైకొన్న నిర్ణయం మంత్రివర్గంలో అధికస్థానాలు సంపాదించడానికి వేసిన ఎత్తుగడేనని మార్క్సిస్టు నాయకుడు శ్రీ నంబూద్రిపాద్ అన్నారు

అధికారంకోసం వంటపార్టీలు అధికారకాంగ్రెస్ కేరళ కాంగ్రెస్‌లపై జరుగుతున్న పెనుగులాటకు ఇది ప్రత్యక్ష చిహ్నమని ఆయన అన్నారు

ఇది అధికారకాంగ్రెస్‌లోని యువకులకు, వృద్ధులకు మధ్య జరుగుతున్న సైద్ధాంతిక పెనుగులాటకాదని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్ సహాయనిధికి ఆంధ్రబ్యాంకు విరాళం

హైదరాబాద్ ఏప్రిల్ 26 పి.టి.ఐ

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్ డైరెక్టరు బోర్డు గతశనివారం సమావేశమై ఆంధ్ర పదేశ్‌బంగ్లాదేశ్ సహాయనిధికి పదివేల రూపాయల విరాళాన్ని ఇచ్చింది.

బెల్లంపల్లిలో బాలల శిబిరం

ఆదిలాబాద్ ఏప్రిల్ 26

ఆదిలాబాద్‌లోని సరస్వతిశిశుమందిర్ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల జిల్లా శిబిరం ఈ నెల 2...28 వరకు బెల్లంపల్లి జరిగింది

ఈ శిబిరంలో జిల్లాలోని అన్ని ప్రాంతములనుండి దాదాపు 800 మంది 7-11 సంవత్సరాల ప్రాయంగల బాలబాలికలు పాల్గొన్నారు

శారీరక, మానసిక విజ్ఞానిక పాఠ్యక్రమ తరగతులలో శిక్షణలు అదనపాఠ్యమ దండర్ ఆదిలాబాద్ కోటంరాజు నిర్మల తదితరులు పోటీలు నిర్వహించారు

ఆకర్షణీయంగా ఏర్పాటుచేయబడిన సభకు శ్రీ బొడులాల్ సేఠ్ అధ్యక్షత వహించారు. శ్రీ కోలి పురుషోత్తమరావు విజేతలకు బహుమతులువంచారు

జిల్లాకార్యదర్శి శ్రీ గోపాలకృష్ణరావు దండనాయక్ జార్ వందనసమర్పణ చేశారు

వ్యాగన్లు లేకధన్‌బాద్ గనుల్లో పనికి ఆటంకం

వేలాదిమంది కార్మికులకు ఉద్వాసన

ధన్‌బాద్ ఏప్రిల్ 26 యు ఎన్ ఐ

తవ్విన బొగ్గును సరఫరా చేయడానికి వ్యాగన్లు లేక ఆగిపోవడంతో ధన్‌బాద్ బొగ్గుగనులలో సుమారు 40 వేలమంది కార్మికులు పనికోల్పోయారని ఇటీవలి పరిస్థితి మెరుగుపడకపోతే కనీసం మరో లక్షమందినైనా రిట్రెంచ్ చేయవలసిరావచ్చునీ యూనియన్ నాయకులు చెప్పారు

సుమారు 65 లక్షల టన్నుల బొగ్గు గనుల సరఫరా పడిఉన్నదని దాని విలువ 18 కోట్ల రూపాయలు ఉంటుందనీ యూనియన్ నాయకులు తెలిపారు

తవ్విన బొగ్గు ఒక పెద్ద గుట్టలాగా పోగు ఉంటాయి కాబట్టి పోయడానికి తావు లేక కొండలాగున తిరిగి గనులలోనే పోయవలసి వచ్చినది దానివల్ల ఇప్పుడు అదనంగా ఖర్చు భరించవలసి వస్తుందని వారు చెప్పారు

ఏలూరు మున్సిపాలిటీ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ఓటమి

(ఆంధ్రభూమి విలేకరి)

ఏలూరు ఏప్రిల్ 26

ఏలూరు మున్సిపాలిటీ చైర్మన్ శ్రీ టి. వి ఎల్ సత్యనారాయణపై అవిశ్వాస తీర్మానాన్ని కోరుతూ మొత్తం 36 మంది సభ్యులలో మూడు 24 మంది సభ్యులు సంతకాలతో కలెక్టరుకు సమర్పించిన లేఖ నిర్వర్తియోజన మైంది.

నిన్న కలెక్టరు అవిశ్వాస తీర్మానాని. అమోదించేందుకై కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయగా పరిపక్వ సభ్యులలో ఒక్కరు సమావేశానికి హాజరుకాలేదు మున్సిపాలిటీ చైర్మన్ సమర్థకులే 18మంది హాజరైనారు అందువల్ల అవిశ్వాసతీర్మానం ఓటమిచెందటము ప్రస్తుతం చైర్మన్ ఇకముందుకూడా పదవిలో కొనసాగే ఏర్పాటుకావటమూ జరిగాయి

మున్సిపల్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు శ్రీ ఎస్ సూర్యనారాయణ ఈవిషయంలో ప్రదర్శించిన రాజకీయ చాతుర్యాన్ని పరిశీలకులందరూ మెచ్చుకున్నారు.

సమావేశంలో అవిశ్వాసతీర్మానం పరిశీలన కలెక్టరీ ప్రారంభంగానే చైర్మన్ పక్షంవారు అనంతరం శ్రీ సత్యనారాయణకు వ్యూహములు పేనిఉరిగింపుకూడా జరిపారు

శశిభూషణ్ ఎన్నిక చెల్లదని మధోక్ పిటిషన్

అవినీతి, బాలెటు పత్రాల రసాయనిక ప్రక్రియ మొదలగు ఆరోపణలు

మాన్‌పురి ఏప్రిల్ 26 యు ఎన్ ఐ

దక్షిణఢిల్లీ నియోజకవర్గంనుండి లోక్ సభకు ఎన్నికైన అధికార కాంగ్రెసు అభ్యర్థి శ్రీ శశిభూషణ్ ఎన్నికను సవాలు చేస్తూ జనసంఘం నాయకుడు శ్రీ బలరాజ్ మధోక్ ఢిల్లీ హైకోర్టులో ఎన్నికలపిటిషన్ దాఖలు చేశారు

అధికార కాంగ్రెసు అభ్యర్థి శ్రీ శశిభూషణ్‌పై 71,690 వోట్ల తేడాతో శ్రీ మధోక్ మార్చిలోజరిగిన అర్థాంతర ఎన్నికలో ఓడిపోయారు శశిభూషణ్ ఆయన కనుసన్నలపై మెలిగిన ఆయన ఏజంటు తదితరులు అవినీతి చర్యలకు పాల్పడారని శ్రీ మధోక్ ఆరోపించారు.

శనివారంనాడు దాఖలైన ఈ పిటిషను పర్యేక్షణం విచారణకు రాగలదని తాని స్తున్నారు

అధికార కాంగ్రెసు అభ్యర్థికి వోటు ఇచ్చినట్లయితే దానికి బదులు లంచంగా మాళవ్యా నగర్‌లో ఉన్నటువంటి ముజఫర్ గఢ్ బిరాదరి వారికి దేవాలయం నిర్మించుకోడానికిగాను పదివేల రూపాయల మొత్తం ఇస్తానని శ్రీ శశిభూషణ్ వాగ్దానంచేసినట్లు శ్రీ మధోక్ ఆరోపించారు. దక్షిణ ఢిల్లీ నియోజకవర్గంలో మాళవ్యానగర్ ఉన్నది. పోలింగు రోజున శశిభూషణ్ వోటర్లకు పోలింగ్ స్టేషనుకు రావడానికి తిరిగి ఇండటానికి వెళ్ళడానికి బాహాటాలను సమకూర్చారనీ. చట్ట ప్రకారం నిర్ణయించిన పదివేల రూపాయల పరిమితిని అధిగమించి ఆయన లక్ష రూపాయల దాకా ఖర్చు చేశారనీ కూడా ఆరోపించారు

పరిధి ప్రకారం మోసపూరితమైన బ్యాలెటు పత్రాలను కాంగ్రెసు అభ్యర్థి విజయానికై ఉపయోగించారన్న ఆరోపణ కూడా శ్రీ మధోక్ పిటిషన్‌లో ఉన్నది

ఆవు-దూడ గుర్తు మీద ఉన్న ముద్రలు పేలాది బ్యాలెటు పత్రాల మీద ఒకేరకంగా, ఒకే స్థలంలో ఒకే గాఢ సాంద్రతతో ఉన్నాయని ఈ ముద్రలు మిగతా బ్యాలెటు పత్రాల మీది ముద్రల కన్నా మసుపైనగా ఉన్నాయనీ, దానికి విస్పష్టంగా దీపం గుర్తు మీద వేసిన ముద్రలలో కదలి రూప వికృతి చెంది అస్పష్టంగా ఉన్నాయనీ ఒకే రకమైన గాఢ సాంద్రత లేదని ఆయన పిటిషన్‌లో వివరించారు అలాంటి బ్యాలెటు పత్రాల రంగు దళసరి మిగతా బ్యాలెటు పేపర్ల కన్నా భిన్నంగా ఉన్నదని కూడా ఆయన ఆరోపించారు

మానవ హస్తంతో వేసిన ముద్రలకు కాక, సాంకేతిక రసాయనికి ప్రక్రియ ద్వారా పొందించిన ముద్రలుకల బాలెటు పత్రాలు దాదాపు లక్షదాకా ఉన్నాయనీ, ఇవి ఒకరకమైన ప్రత్యేక బాలెటు పత్రాలనీ వోటింగునాటికి అదృశ్యంగా ఉండి కౌంటింగ్ నాటికల్లా అవుదూడ గుర్తు పెద్ద ముద్రలు ప్రత్యక్షంకావడం దాని మీద వోటర్లువేసినముద్రలు మాయమవడం జరుగుతుందనీ ఈరకం బాలెటు పత్రాలు మామూలు బాలెటు పత్రాలకు దళసరిలో, రంగులో భిన్నంగా ఉన్నాయనీ ఆయన ఆరోపించారు ఈ రసాయనిక ప్రక్రియ సంపూర్ణంగా అమలు జరగడానికిగాను వోటింగునాటికి కౌంటింగు నాటికి మధ్య కాలాలని అయిదారు రోజుల సమయం తీసుకున్నారని ఇది ఇదివరకటి ఎన్నికల అవకాశానికి భిన్నమైనదని ఆరోపించారు.

శ్రీ మాధోరామ్ సత్యనారాయణ పిటిషన్‌ను దాఖలుచేసినందుకు అభినందించారు

హంగరీలో ఎన్నికలు: అభ్యర్థుల ఎంపికలో ప్రజలకు స్వేచ్ఛ

వియన్నా ఏప్రిల్ 26 (రాయిటర్)

హంగరీలో నిన్న జాతీయ అసెంబ్లీకి (పార్లమెంటు స్థానిక సంస్థలకు జరిగిన ఎన్నికలలో 70 లక్షల మంది ప్రజలు పాల్గొన్నారు

ఎన్నికలకు ముందు కమ్యూనిస్టు పాలకులు ఈసారి అధికార పార్టీ అభ్యర్థులతో పాటు ప్రజలు బహిరంగ సభలలో తమకు నచ్చిన అభ్యర్థులను నిలబెట్టేందుకు అంగీకరించారు

ప్రజలు 61 నియోజక వర్గాలలో తాము కోరాలనుకున్న అభ్యర్థులను నిలబెట్టారు. ఈసారి ఎన్నికలలో శ్రీలు ఇదివరకటి కంటె ఎక్కువగా పోటీ చేశారు.

నేడు వెనుకబడిన తరగతుల ప్రతినిధుల సమావేశం

హైదరాబాద్ ఏప్రిల్ 26

రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ నిపాదనలు అమలు జరిగే దిశవైపు ప్రయత్నించడానికై రేపు తెలంగాణా వెనుకబడిన తరగతుల మహాసభ కార్యాలయంలో ఒక సమావేశం జరుగుతుందని దీనిలో వెనుకబడిన తరగతుల సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటారని ప్రధాన కార్యదర్శి శ్రీ కె లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు

బలం ఆరోగ్యం పొందండి

అడుగునికి శాస్త్రీయవిద్యుత్ ప్రతిరకముల సహాయముతోఉచిత చికిత్సచేయబడును ప్రశ్నాళిగాంచిన గుప్త రోగముల స్పెషలిస్టుడాక్టర్ రాజా బలహీనతకు శక్తిహీనతకు శాస్త్రీయమైనచికిత్స చేయుదురుపెండ్రముందు లేక తరువాత ఒకసారి సంప్రదించండి

ముఖ్యమైనవి ఫలితాలను చేయుటకు 12 గంటల వ్యవధి అవసరము

వేళలు ఉదయము 8 నుండి రాత్రి 9-30

రాజా డిస్పెన్సరీ

కాచిగూడ సెవన్‌రోడ్

ప్రభాత్‌టాకీసువద్ద, హైదరాబాద్-27

(Khan & Sons)

Prabhat

ఏప్రిల్ 72. 28 29 తేదీలు

రోజూ ఉదయం 11-30 అట

జరిగిన కథ

జగ్గయ్య, కృష్ణ కాంచన విజయలలిత సంధ్యారాణి, రాజబాబు నాగయ్య

బాలాజీ-ముషీరాబాద్

నేడే చూడండి

ఉదయం 11.00 గంటలకు

పాల మనసులు

తాళ జమున, హరనాథ్ జేబీరాణి వగైరా

నేడు. రేపు, సంవత్సరమంతా మార్పుచెందే సీజన్ ప్రకారం

మీకు నచ్చే ప్రతి సమూనాలలో అత్యుత్తమమైన ఆధునిక రకాల

చీరెల పొందండి

బనారస్, ధర్మవరం, బెంగుళూరు, కంచి

ఆర్ని, గద్వాల, కార్టెట్, ప్రింటెడ్

ఖద్దర్ వాయిల్స్, చేనేతలు ఇతర రకములు

పురుషులకు సూటింగులు, షర్టింగులు

నీలకంఠం బనారస్ హౌస్

టెలిగ్రాఫ్ ఆఫీసు ఎదుట: కోఠి హైదరాబాద్ ఫోన్: 42087

(A.A.)

త్వరపడండి నేడే చూడండి

దేవతలకే దేవుడు. ఆ వెంకటేశ్వరుడు ఆ స్వామి మహిమలు తెలుపు మహా తర చిత్రం శ్రీ తిరుపతమ్మ కథ

కుటుంబ సమేతంగా తప్పక చూడండి

చూచిన వారంతా బంధుమిత్రులకు చెప్పండి

నేడే చూడండి ..... చూచి ఆనందించండి

ఏడుకొండలవాని దయతో కలగిన ఉత్తమయిల్లాలి పుణ్యచరిత్ర

శ్రీ తిరుపతమ్మకథ

ఏడుకొండలస్వామి భక్తులందరు తప్పక చూడవలసిన చిత్రం...

పద్మశ్రీ N.T.రామారావు, కృష్ణ, మంజుల, రాజసులోచన... సత్యనారాయణ

సర్వాంగసుందరమైన.....

రిజిష్ట్ర ప్రొడక్షన్స్ లిమిటెడ్

బాలాజీ చిత్రమందిర్-ముషీరాబాద్-హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు 2-30. 6-00. 9-30

శ్రీ మోహనా కలిమ్స్ రిలీజ్

శివాజీ జయంతి రోజు ఖివాడిలో ఊరేగింపు జరుపరాదని ఉత్తర్వు

బొంబాయి ఏప్రిల్ 26 యు ఎన్.ఐ

హిందూమహాసభకు చెందిన జాతీయ నాయకుడు శ్రీ వి.ఆర్ పాటిల్‌ను యీనెల 29 వ తేదీవరకు థాణాజిల్లాలో ప్రవేశించవద్దని నిషేధించినట్లు అధికారి ఉత్తర్వు జారీచేశారు

ముందు జాగ్రత్తచర్యగా యీ నిర్ణయం గైకొన్నట్లు కలెక్టర్ చెప్పారు.

పోలీసుల ఆదేశాలను ధిక్కరించి, శివాజీ జయంతివారు భివండీలో ఊరేగింపు జరపగలనని శ్రీ పాటిల్ ప్రకటించారు.

కరీంనగర్ విద్యార్థి సంఘటన

(ఆంధ్రభూమి విలేకరి)

కరీంనగర్ ఏప్రిల్ 26

కరీంనగర్ విద్యార్థి సంఘటన జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఈ క్రింది వారు ఎన్నికైనారు

శ్రీయుతులు మాడిపల్లి ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజర్) కె రామచంద్రం (వంగపల్లి) విద్యాప్రచారకులు, డి కృష్ణయ్య, కె జగన్ మోహన్, ఎ వి రామయ్య ఎం. ఆంజనేయులు, వి సత్యనారాయణ, కె రామమణి శాంబుల్ ఎస్ నర్సయ్య జి కృష్ణారెడ్డి సభ్యులు

Printed by K. R. Parthasaram, for the Proprietor of The Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E. Editor: Gora Sastry.

మూల్యం కేవలం 155/-*



మాటి ధ్వని అమూల్యం

దీపక్

టెలిఫంకన్ వారి చాలా మంచి 2 బ్యాండ్ల ట్రాన్సిస్టర్

దీపక్ ఎంత మేలురకమైనదీ అంటే మీరు మీకు కావలసిన ఏ కార్యక్రమాన్నయినా ఏ స్టేషను నుంచైనా ఎంతో స్పష్టంగా వినవచ్చు ఒక్క మీడియమ్ వేవ్ స్టేషన్లే కాకుండా షార్ట్‌వేవ్‌లో 16-60 మీటర్ల వరకూ గల అన్ని స్టేషన్లూ కూడా ఎంతో పీలుగా వస్తాయి.

టెలిఫంకన్ వారి జర్మను సాంకేతిక పరిజ్ఞానమూ సూక్ష్మ పరిశీలనా దృష్టీ దీపక్‌ని, యీ శ్రేణిలోని 2 బ్యాండ్ల ట్రాన్సిస్టర్లన్నిటిలోకి చాలా మేలురకమైనదిగా తయారు చేసాయి.



టెలిఫంకన్

ఆర్క్

2 బ్యాండ్ల పాకెట్ సెట్

రు. 155/-*

జనతా డీలక్స్

3 బ్యాండ్ల పోర్టబుల్. కేబుల్ మోడల్

రు. 328/-*

కేదార్ II

3 బ్యాండ్ల మెయిన్స్ రేడియో

రు. 838/-*

* ఎక్సయిజ్ పన్నుతో సహా. స్థానిక పన్నులు అదనం